| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : డా॥ ఆచార్య తిరుమల | | | సంగీతం | : కె. రామాచారి |

# 84. మంచితనమే

ప ॥ మంచితనమే మనిషి మనిషికి బంధము
మమతనిండిన మనసు ఉంటే అందము ॥ మంచితనమే ॥

చ ॥ 1 పెద్దవారిని గౌరవించుట వినయము
పేదవారిని ఆదరించుట కరుణము
ఆకలంటే అన్నమిడుటే పుణ్యము
ఆపదలలో ఆదుకొనుటే ధర్మము ॥ మంచితనమే ॥

చ ॥ 2 సత్యపాలన ప్రగతికాంతికి ద్వారము
సహనశీలం సంఘశాంతికి మూలము
అన్ని మతముల సారమొకటే దైవము
మానవత్వమె దైవశక్తికి జీవము ॥ మంచితనమే ॥

చ ॥ 3 చదువులంటే వెలుగు కలదని తెలియుము
భేదమన్నది లేక ఒకటిగ కలియుము
నీతినియమం వీడకెప్పుడు నడువుము
జాతికీర్తికి కేతనమ్మయి నిలువుము ॥ మంచితనమే ॥